## మౌలిక వసతులు కల్పిస్తాం..



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్‌నగర్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, జూలై 2: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీజేఆర్‌నగర్‌లో రూ.1.3కోట్లతో బాక్స్‌డ్రైన్ నిర్మాణపనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బాక్స్ డ్రైన్‌ల వల్ల వరదముంపు తప్పుతుందని అన్నారు. నిర్మాణపనులలో నాణ్యతాలోపాలు జరుగకుండా అధికారులు పరిశీలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, ఉమేష్‌సింగ్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, శ్రీనివాస్, సంపత్‌రావు, బ్రమ్మయ్య, అచ్చిరెడ్డి, రాము, నర్సింగ్‌రావు, కిశోర్, రాము, శీను, అరుణ్, వాజిద్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



ఆద్రాస్‌పల్లి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ గోనె హనుమంత్‌రెడ్డి

శామీర్‌పేట, జూలై 2: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు గోనె హనుమంత్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లి గ్రామంలోని ఎల్లగూడ గ్రామానికి ఎంపీటీసీ నిధులు రూ.4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ 300 జనాభా కలిగిన ఎల్లగూడ గ్రామానికి పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణం లేదన్నారు. గ్రామస్తుల వినతి మేరకు శామీర్‌పేట-ఉద్దెమర్రి ప్రధాన రోడ్డును కలుపుతూ ఎల్లగూడకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాదగిరి, నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ జహంగీర్, సంజీవ, రమేశ్, ప్రవీణ్, సంజీవరెడ్డి, శంకర్‌రెడ్డి, మల్లేశ, ఆంజనేయులు, బిల్ కలెక్టర్ విజయ్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



నాగారం మున్సిపాలిటీ రాంపల్లి శిల్పానగర్‌లో నర్సరీలను పరిశీలిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 2: పచ్చదనానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరూ హరితహారం కార్యక్రమంలో పాల్గొనాలని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శిల్పానగర్‌లో నర్సరీలను, పార్కులను పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో చెరువు గట్టపై ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు కళావతి, డిప్యూటీ ఇంజినీర్ సుదర్శనం, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

కాప్రా, జూలై 2: మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఎల్బీనగర్ జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో జడ్సీని కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు.జడ్సీ మాట్లాడుతూ త్వరలోనే మల్లాపూర్ డివిజన్‌లో ప్రతిపాదిత పనులను పరిశీలించి ఆ మేరకు చర్యలు తీసుకుంటానని తెలిపినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉస్మాన్, రఘు పాల్గొన్నారు.

## డివిజన్‌లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చండి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

కాప్రా/మల్లాపూర్, జూలై 2:మల్లాపూర్ డివిజన్‌లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య విభాగం వైద్యాధికారి ఏఎంఓహెచ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, ఇతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడంతో పాటు, వాహనాల ద్వారా సత్వరం తరలించాలని కోరారు. కాలనీల్లో వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చెత్త ఎప్పటికప్పుడు తరలించేలా జవాన్లు, ఎస్ఎఫ్ఏలు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు లక్ష్మి, స్వప్న,పుష్పపాల్గొన్నారు.

## రామలింగేశ్వరనగర్‌లో పార్కు స్థలాన్ని కాపాడాలి

మేడ్చల్, జూలై 2: మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వరనగర్‌లో ఉన్న పార్కు స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్ 1058, 1059లో ఉన్న స్థలాన్ని కాలనీకి చెందిన ఓ వ్యక్తి కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సామాజిక ప్రయోజనాలకు ఉపయోగ పడాల్సిన స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కాలనీవాసులు అన్నారు. వెంటనే తగిన విచారణ జరిపించి, పార్కు పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూన్ 2: అధికారులు చిత్తశుద్ధితో పని చేసి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల అధికారులు, సిబ్బందితో పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రజల కోసం పనిచేసేవారికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. అభివృద్ధి పనులు కొంత పనులు చేపట్టి, వదిలివేయకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు ప్రారంభించి, నిలిపివేయడం సరికాదని సూచించారు. బిల్లులు రావడంలేదనే కారణంతో కాలనీలో పనులు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీటిపై దృష్టిసారించాలన్నారు. పనిచేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఉద్యోగులు పనులు నిస్వార్థంగా చేస్తూ, ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం పనిచేస్తామని, అధికారులు సమన్వయంతో పనులు పూర్తిచేయాలని సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలు, వీధిదీపాలు, రోడ్ల సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాని సూచించారు. చిలుకానగర్‌లో శ్మశానవాటికను వైకుంఠధామంగా చేపట్టే పనులు ప్రారంభించేవిధంగా చూడాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కోరారు. పనుల్లో జాప్యం లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, వాటర్‌వర్క్స్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఈఈ నాగేందర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి



జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీజేపీనాయకులు

నేరేడ్‌మెట్, జూలై 2: తెలంగాణ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కార్యాలయంలో బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రూప్ 1, ప్రిలిమ్స్‌ల్లో 1:100 ప్రకారం క్యాలిఫై చేయాలని, గ్రూప్ 2,3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25వేల టీచర్ పోస్టులతో మోగా డీఎస్సీని నిర్వహించి ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్‌పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించి, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలని వినతి పత్రంలో పొందుపరిచి ఎమ్మార్వో కార్యాలయ అధికారికి అందజేశారు. అనంతరం పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ హిందుమతాన్నిఅవమానపరుస్తూ మాట్లాడారంటూ నేరేడ్‌మెట్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ సమాజానికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణతో షాపుల యజమానులకు నష్టం జరగనివ్వం

- స్వార్థపూరిత రాజకీయాల కోసం షాపుల యజమానులను రెచ్చగొడుతున్నారు..
- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..
- ఎమ్మెల్యే 'మర్రి' వివరణ



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 2: ఓల్డ్ అల్వాల్‌లో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్ ఇందిరాగాంధీ చౌరస్తాలో స్థానిక షాపుల యజమానులు రోడ్డు విస్తరణలో తమ దుకాణాలు పోతాయని, ఉపాధి కోల్పోతామని ధర్నా చేశారు. షాపుల యజమానులు ఎమ్మెల్యే దిష్టిబొమ్మను సైతం దహనం చేయడంతో ఎమ్మెల్యే వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు సుచిత్ర వైపు అడ్డంగా ఉన్న చెట్లతో పాటు విద్యుత్ స్తంభాలను తొలగించాలని టౌన్‌ప్లానింగ్, హార్టికల్చర్, ఫారెస్ట్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. ఇక్కడ షాపులు నడుపుతున్న యజమానులకు నష్టం రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. కొందరు స్వార్థపూరిత రాజకీయాల కోసం షాపుల యజమానులను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, సాంకేతిక కారణాల వల్ల పనులు జరగలేదని అన్నారు. ఇక్కడ వ్యాపారులు చేసుకుంటున్న గౌడ సంఘం వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఆటో కార్మికులు, షాపుల యజమానులకు నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

మేడ్చల్, జూలై 2: మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ రజిరరాజమల్లారెడ్డి అధ్యక్షతను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వసంతలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, మండల అధికారులు, ప్రత్యేకాధికారులు హాజరు కావాలని కోరారు.

**శామీర్‌పేటలో..**

శామీర్‌పేట, జూలై 2: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ ఎల్లూబాయిబాబు, ఎంపీడీవో మమతభాయి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

మల్లాపూర్,జూలై 2: మల్లాపూర్ అరుంధతి సంక్షేమసంఘం నూతన అధ్యక్షుడుగా యెడాల గణేష్ ఎన్నికైనట్టు ప్రతినిధులు ప్రకటించారు. మల్లాపూర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన ఎన్నికలో165 సాధించి కృష్ణపై గణేష్ గెలుపొందారు. ఎన్నికల అధికారిగా పర్నాటి వెంకట ప్రసాద్ వ్యవహరించారు. సంఘం అభివృద్ధి కోసం శాయశక్తులా కృషిచేస్తానని అరుంధతి సంక్షేమసంఘానికి కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు యెడాల గణేష్ తెలిపారు. అనంతరం కొత్త అధ్యక్షుడిని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.



యెడాల గణేష్‌ను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

## ఉప్పల్‌లో బోనాలకు ముందస్తు ఏర్పాట్లు

ఉప్పల్, జూలై 2: ఉప్పల్‌లో బోనాల పండుగ దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని మహంకాళి ఆలయ ప్రాంతంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను పరిశీలించారు. అనంతరం సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కోరారు. ఆలయాల వద్ద సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి, ఏఈ వసంత, జగన్నాథగౌడ్, ఆండాలు, సల్ల ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్,నరసింహ, సాయిలు, విఠల్, సురేష్, లక్ష్మణ్, రాఘవేంద్ర, సుమన్‌రెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

## ● జడ్పీ చైర్మన్‌కు సన్మానం



జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పదవీ కాలం పూర్తవుతున్న సందర్భంగా ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన కాంగ్రెస్ మేడ్చల్ పట్టణం, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. -మేడ్చల్

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, జూలై 2: విద్యుత్ లైన్‌ను మార్చనున్న కారణంగా విద్యుత్ సరఫరాలో బుధవారం అంతరాయం విధించనున్నట్టు విద్యుత్ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 33కేవీ గుండ్లపోచంపల్లి 1, 2, కొంపల్లి, 11కేవీ రెడ్డి నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. మయోరా, బిల్డ్‌మేట్, బిగ్‌బాస్కట్, ప్రమోదర్ రెడ్డి డీటీఆర్, బైసాఖీ దాబా డీటీఆర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో కోత అమలవుతుందని పేర్కొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట



ఎంకె బద్రుద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు

అబిడ్స్, జూలై 2 : బీఆర్ఎస్ ప్రభుత్వం నాంపల్లిలోని అనీసుల్‌గుర్బా అనాథ బాలల శరణాలయాన్ని రూ.40 కోట్లు వెచ్చించి భారీగా నిర్మాణం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎం.కె.బద్రుద్దీన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ భవనాన్ని టెమ్రీస్‌కు లీజ్‌కు ఇచ్చి ఆరోపణలు చేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు కానుకలను ఇవ్వడంతో పాటు మసీదుల వద్ద ఇఫ్తార్‌ను ఏర్పాటు చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటికి మంగళం పాడిందని ఎద్దేవా చేశారు. మైనార్టీలకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

## ఇండ్లల్లో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలి



ఇండ్లల్లో పనిచేసే మహిళలతో మాట్లాడుతున్న నర్సింగరావు తదితరులు

నేరేడ్‌మెట్, జూలై 2: ఇండ్లల్లో పనిచేసే మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులుగా గుర్తించాలని మల్కాజిగిరి మండల సీఐటీయూ కార్యదర్శి బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ ఏకలవ్యనగర్‌లో ఇండ్లలో పనిచేసే మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలో పనిచేసే మహిళలు కొందరి వద్ద అనేక రకాల వివక్షకు, చీదరింపులకు గురువుతున్నారని, పని చేసే మహిళలందరిని కార్మికులుగా గుర్తించి గుర్తింపుకార్డులు జారీ చేసి హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా వారికి సామాజిక భద్రత, రక్షణ కల్పించాలన్నారు. మానసిక శారీరక వేధింపులు ఆపాలని, అత్యాచారాలు నివారించి పనికిదగ్గ వేతనం నిర్ణయించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న ఈఎస్ఐ, పీఎఫ్‌ల సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకురాలు సుమిత్ర, నాయకులు జగదీష్ , రేఖ, పుష్ప, అనురాధ, అనిత, లక్ష్మి, జానకి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

బాలానగర్, జూలై 2 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌కాలనీలోని ఎంఐజీ పార్క్‌లో వసతుల కల్పన కోసం జీహెచ్ఎంసీ ఏఈతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రాత్రి సమయాల్లో ఆకతాయిలు పార్క్‌లో తాగిన మైకంలో అరుపులు చేస్తూ అలజడి సృష్టిస్తూ స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ సనత్‌నగర్ సీఐ పురుషోత్తంరెడ్డికి ఫోన్ చేసి పార్క్‌లో ఆకతాయిల ఆగడాల నివారణకు గస్తీలను ముమ్మరం చేయాలని కోరారు. సీఐ పురుషోత్తంరెడ్డి పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తానని, ఆకతాయిల కదలికలను గుర్తించడం కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా సరే సమస్యలుంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పేర్కన్నారు. కార్యక్రమంలో హనుమంతరావు, సాంబశివారెడ్డి, వినయ్, ఉమావతి గౌడ్, జ్యోతిగౌడ్, పుతిలీబేగం తదితరులు పాల్గొన్నారు.

## బీపీఈడీ, డీపీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలు గో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 9లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 10 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని లా కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను రెండు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవా ల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 18లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పా రు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 31 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి

అల్లాపూర్,జూలై2: అల్లాపూర్,మోతీనగర్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూరి చేయాలని మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్ రమేష్‌ను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చారిజ బండి రమేశ్ కోరారు.మంగళవారం అల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలు పూర్తిచేయాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు వివరించారు.కార్యక్రమంలో వైస్ చైర్మెన్ లక్ష్మణ్,ఏ.బ్లాక్ అధ్యక్షుడు టి.వేణు,రేష్మ,నరసింహా యాదవ్,విట్టల్‌రెడ్డి,మహ్మద్ జమీర్,అబ్దుల్లా, సయ్యద్ బాబు,నజీర్,సుంకన్న,మస్తాన్‌రెడ్డి,అహ్మద్ పాషా ,కనకయ్య,వాజీద్ పాషా,భారతమ్మ,శాంతమ్మ పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

దుండిగల్,జూలై 2: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డులల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత,దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డులకు చెందిన ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ,తమ వార్డులు/బస్తీలల్లో నెలకొన్న సమస్యలను వివరించడంతో పాటు పరిష్కరించాలని కోరారు.ఇందుకు స్పందించిన కృష్ణ దుండిగల్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు మెరుగైన వసుతులతో పాటు ప్రజలకు అవసమైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెలబాల్‌రెడ్డి,కౌన్సిలర్లు భరత్‌కుమార్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తనను కలిసిన నేతలు,కార్యకర్తలతో కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ


IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT :: KUSHAIGUDA
O.S.No. 250 OF 2019

Between:
Samuel ...Plaintiff
AND
Naomi Cinderella Snehalatha & Others ...Defendants

**NOTICE**

To
1] **DAVID DEV KUMAR,** S/o. Late Clement Issac, Aged about 69 years, Occ.: Retd. Employee,
2] **BEENA,** W/o. David Dev Kumar, Aged about 68 years, Occ.: Retd. Employee, Both R/o. Flat No. 102, Janapriya Apts., Golconda X Roads, Musheerabad, Hyderabad.
3] **SHIRLEY HELEN,** W/o. Noel Naveen Kumar, Aged about 46 years, Occ.: Housewife,
4] **ROBIN,** S/o. Joel, Aged 39 years, Occ.: Business, 3 & 4 R/o Flat No. 303, Venkateshwara Lake Front Apts., Ramakrishnapuram, Secunderabad. ...Defendants No. 2 to 5

Please take notice that the Plaintiff had filed the above suit seeking the relief of declaration of title & perpetual injunction against the defendants in respect of the suit schedule property and the said matter is posted to 15-07-2024 for your appearance.

Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10.30 a.m. on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
Sd/- **AKULA MAHESH KUMAR,**
**G.C. BASAPPA,** Advocates
Flat No.206, 2nd Floor,
Indra Dhanush Apartments, Beside Axis Bank,
Road No. 2, Banjara Hills, Hydenibad-034,
**Cell: 9848933536.**



**PUBLIC NOTICE**

The General public are hereby informed that my client Mr. Ranga Satish Goud, S/o. Vittal Goud, Aged 46 years, R/o. H.No. 2-3-32, Vijayapuri Colony, Uppal, Hyderabad, had entered into an Agreement of Sale to purchase the Open Plot No. B-33, in Sy.No. 121, admeasuring 340 Square yards, situated at Medippaly Village, Medipally Mandal, Pheerzadiguda Municipal Corporation, Medchal-Malkajgiri District, from Mr. Induri Anji Reddy, S/o. Late Induri Peda Vema Reddy, Aged 60 years, R/o. H.No. 8-65/1/A, Srinivas Nagar, Chintal, Plot No. 59, Quthbullapur, Ranga Reddy District, for a valid sale consideration. If anybody having any claims or objections for the above said sale transaction in respect of the above said Plot they shall meet the undersigned within seven (7) days from the Date of publication of this notice along with the relevant Documents or else take notice that my client will proceed with the above said sale transaction with the above said persons and which become final and no claims or objections will be entertained after the above said stipulated period.

Sd/- **D. BALA MALLESH,**
Advocate
#18-36, Zahid Nagar,
Opp. Survey of India, Uppal,
Hyderabad - 500 039,
**Call: 9848162618.**
Hyderabad, Dt.: 02-07-2024.